జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
ఆదివారం 31-8-2025




### పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే
# కాంగ్రెస్ ప్రభుత్వ విధానం
పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

5





# యాసంగి పంటలకు భరోసా

పెద్దపల్లి, ఆగస్టు 30 :

జిల్లాకు వరప్రదాయిని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వస్తుండడంతో జలకళను సంతరించుకున్నాయి. ఇప్పటికే వేసిన వానాకాలం పంటలతో పాటు యాసం గి సీజన్‌లో పంటలు వేసేందుకు సాగు నీటికి ఢోకా లేదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో ఎస్సారెస్పీ ఎగువ ప్రాంతంలో వర్షాలు కురియడం ఆలస్యం కావడంతో ప్రాజెక్టు నిండుతుందా లేదా అని రైతులు ఆందోళనకు గురయ్యారు. ఒక్కో బొట్టు, ఒక్కో బొట్టు చేరుతుండడంతో ఒకింత రైతుల్లో ఆశలు చిగు రించాయి. ప్రాజెక్టు 45 టీఎంసీలకు చేరుకోవడంతోనే ప్రభుత్వం ముందుచూపుతో ఆగస్టు 7వ తేదీ నుంచి ఆయకట్టు భూములకు సాగు నీటిని విడుదల చేసింది. గత వారం రోజుల నుంచి ప్రాజెక్టు క్యాచ్‌మెంట్ ఏరి యాలో భారీ వర్షాలు కురవడంతో పాటు మహా రాష్ట్రలోని బాలెగావ్, విష్ణుపురి ప్రాజెక్టులు నిండడంతో అదనంగా వచ్చే నీటిని గేట్ల ద్వారా వదిలి పెట్టడంతో భారీగా ప్రవాహం పెరిగింది. వారం రోజుల నుంచి ఎస్సారెస్పీ నుంచి ఆయకట్టు భూములకు సాగు నీటిని విడుదల చేస్తుండడంతోపాటు వరద కాలువ ద్వారా మిడ్ మానేరుకు నీటిని తరలిస్తున్నది. అదనపు నీటిని గోదావరిలోకి వదిలి పెడుతున్నది. శనివారం సాయం త్రం వరకు ఎస్సారెస్పీకి 4,50,000 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా 39 గేట్ల ద్వారా 5 లక్షల క్యూసెక్కుల నీటిని వదిలి పెడుతున్నారు. 80.5 టీఎంసీలకుగాను ప్రస్తుతం 58.357 టీఎంసీల నీళ్లు ఉన్నాయి.

మిగతా 2లో...

### వయోవృద్ధుల పోషణకు ట్రిబ్యునల్ ఉత్తర్వుల
# అమలును పర్యవేక్షించాలి
**వృద్ధులకు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 30,(ప్రజాజ్యోతి): వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం అనుసరించి ట్రిబ్యునల్ ఇస్తున్న ఉత్తర్వులను పాటిస్తున్నది లేనిది పర్యవేక్షించాలని, తద్వారా వృద్ధులు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.

మిగతా 4లో...




# చిన్నారి వైద్యానికి కలెక్టర్ ఆర్థిక చేయూత
- క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం
- ఇద్దరికి కలిపి రూ. 1,75,000 అందజేత
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు



మిగతా 5లో...

## కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాన్ని మార్చుకోవాలి

**-రాహుల్ గాంధీ మోడీకి వెంటనే క్షమాపణ చెప్పాలి**

**-బిజెపి పార్టీ మల్యాల మండల నాయకులు**

**మల్యాల ,ఆగస్టు 30, ప్రజాజ్యోతి::**
కాంగ్రెస్ పార్టీ ఇకనైనా దిగజారుడు రాజకీయాన్ని మానేయాలని రాహుల్ గాంధీ వెంటనే భారత ప్రధాని మోడీకి క్షమాపణలు చెప్పాలని మల్యాల మండల బిజెపి పార్టీ నాయకులు కోరారు. బీహార్ లో జరిగిన సభలో మోడీ తల్లిని అవమానిస్తూ కించపరుస్తూ దుర్భాషలాడిన రాహుల్ గాంధీ వెంటనే మోడీకి క్షమాపణలు చెప్పాలని ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు దిగజారుడు రాజకీయాన్ని మానేయాలని కోరారు. రాహుల్ గాంధీ వాక్యాలను నిరసిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొల్లూరు గంగాధర్, కొడిదెల రాజన్న, రాచర్ల రామన్న, హరీష్, సంకుర్తి తిరుపతి, జనగం రాములు, గడ్డం చిన్న మల్లేశం, కందుల వినోద్, నీలం రవి, రుత్త కిషన్,లక్ష్మారెడ్డి,మల్లేశం యాదవ్, గుగిలా గంగారాం, చందు.,నక్క ఆనందం,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాసంగి పంటలకు భరోసా..

**(మొదటిపేజీ తరువాయి)**

వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో నీటి పారుదల శాఖాధి కారులు ముందు జాగ్రత్తగా, బ్యారేజీకి 22 టీఎంసీల కుషన్‌తో దిగువకు నీటిని వదిలిపెడతున్నారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత నీటిని నిల్వ చేయను న్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి 7,60,652 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా, 37 గేట్ల ద్వారా 7,35,538 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలి పెడుతున్నారు. ఈ రెండు ప్రాజెక్టులు నిండడంతో జిల్లాలో రైతులకు సాగు నీటికి ఢోకా లేకుండా పోయింది. జిల్లాలో ఈ సీజన్‌లో 2 లక్షల 70 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు అవుతున్నాయి. ఇందులో ఎస్సారెస్పీ కింద లక్షా 70 వేల ఎకరాల భూములు సాగవుతున్నాయి. ఆన్‌అండ్‌ఆఫ్ పద్ధతిలో సాగు నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురు స్తుండడంతో కాలువల ద్వారా నీటి సరఫరాను నిలిపి వేశారు. వానాకాలం పంటతోపాటు యాసంగిలో కూడా ఎస్సారెస్పీ ఆయకట్టు భూములు పూర్తి స్థాయిలో సాగు కానున్నాయి. వరి పంట పెద్ద ఎత్తున రైతులు సాగు చేయనున్నారు. అలాగే శ్రీపాద ఎల్లం పల్లి ప్రాజెక్టు నుంచి మంథని నియోజకవర్గ పరిధిలోని సుమారు 15 వేల ఎకరాల భూములకు సాగు నీరం దుతున్నది. నంది రిజర్వాయర్ కింద కూడా 5 వేల ఎకరాలకు పైగా సాగు నీటిని అందించనున్నారు. యాసంగి సీజన్‌లో శ్రీపాద ఎల్లంపల్లి నుంచి రామ గుండం ఎత్తిపోతల పథకం ద్వారా రామగుండం నియోజకవర్గంలోని సుమారు 15 వేల ఎకరాల భూములకు సాగునీటిని అందించనున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఆలస్యంగా భారీ వర్షాలు కురిసినా ప్రాజెక్టులు త్వరగా నిండాయి. 246 టీఎంసీల నీళ్లు ఇప్పటికే గోదావరి పాలయ్యాయి. మరింత వరద పెరిగే అవకాశాలున్నాయి. ప్రాజెక్టులు నిండడంతో ఆయకట్టు రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

## మా జిఎంపీపీ మాజీ సర్పంచ్‌లే నాకు భూమి రాకుండా చేస్తున్నారు

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 30
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన రాములు నేను వేంశెట్టి రమేష్ వద్ద కొనుక్కున్న భూమిని నాకు కాకుండా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ చేస్తున్నారని అంబేద్కర్ విగ్రహం సమీపంలో శనివారం రోజున నిరసన వ్యక్తం చేశారు నాకు భూమి ఇప్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు



## శాంతితో జీవనం, అడ్డంకులను అధిగమించే ఆధ్యాత్మిక మార్గం

**గొల్లపల్లి, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):**
జీవితం అనేది సుఖదుఃఖాల కలయిక. ప్రతిసారీ అనుకూల పరిస్థితులు రావు. కష్టాలు, అడ్డంకులు తప్పవు. కానీ వాటిని శాంతితో, సహనంతో ఎదుర్కోవడమే నిజమైన జీవన కళ. ఈ బోధన ప్రతి మతంలోనూ ఒకే తాత్త్వికంగా ఉంచబడింది. భిన్నమతాల గ్రంథాలు మనకు శాంతియుత జీవనానికి దారి చూపిస్తాయి.సనాతన ధర్మం ప్రకారం శాంతి, సమతుల్యం ప్రధానమైన బోధ. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునునికి ఇలా ఉపదేశించాడు: "మాత్రాస్పర్శాస్తు కౌంతేయ శీతోష్ణసుఖదుఃఖదాః? ఆగమాపాయినోనిత్యాస్తాంస్తితిక్షస్వ భారత?" (గీత 2:14). అంటే ఇంద్రియాలకు అనుభవమయ్యే సుఖదుఃఖాలు తాత్కాలికం. వాటిని ఓర్పుతో భరించమని ఆయన స్పష్టం చేశాడు. ఇదే మనిషి జీవితానికి శాంతి బీజం. కష్టాలనుంచి పారిపోవడం కాదు, వాటిని ధర్మబద్ధంగా ఎదుర్కోవడమే ఆత్మశక్తి అని గీతా సందేశం.బైబిల్ లోనూ శాంతి గురించి ఎన్నో స్తోత్రాలు ఉన్నాయి. యోహాను సువార్తలో యేసు ప్రభువు ఇలా అన్నాడు: "శాంతిని మీతో వదిలివెడతాను, నా శాంతిని మీకు ఇస్తానుబీ లోకం ఇస్తున్నట్లు నేను ఇవ్వను. మీ హృదయం కలత చెందకూడదు, భయపడకూడదు." (యోహాను 14:27). అంటే నిజమైన శాంతి దేవుని నుంచే వస్తుంది. కష్టకాలంలోనూ భయపడకుండా ఆ శాంతిపై ఆధారపడమని బైబిల్ బోధిస్తుంది.ఖురాన్ లో అల్లాహ్ ఇచ్చిన గొప్ప బోధ "సబ్ర్" అంటే సహనం. సూరహ్ అల్-బఖరా (2:153) లో ఇలా ఉంది: "ఓ విశ్వాసులారా! సహనం, నమాజ్ తో అల్లాహ్ ను కోరండి. నిజముగా అల్లాహ్ సహనముగలవారితో ఉన్నాడు." అలాగే



సూరహ్ అల్-అన్ఫాల్ (8:46) లో: "అల్లాహ్ ను విధేయంగా అనుసరించండి, సహనంగా ఉండండి. నిజంగా అల్లాహ్ సహనముగలవారితో ఉన్నాడు." అని స్పష్టంగా చెప్పబడింది. ఇక్కడ సహనం (సబ్ర్) కష్టాల్లోనూ శాంతిని కాపాడుకునే శక్తిగా భావించబడింది.బౌద్ధం ప్రకారం దుఃఖమే జీవితసత్యం. బుద్ధుడు ఆశలను తగ్గించడం, మనసు నియంత్రణలో ఉంచడం ద్వారానే శాంతి లభిస్తుందని చెప్పారు. "న హి వేరేన వేరాని సమ్మంతీధ కుదాచనం? అవేరేన చ సమ్మంతి ఏస ధమ్మో సనంతనో?" (ధమ్మపదం) అని ఆయన ఉపదేశించాడు. అంటే ద్వేషాన్ని ద్వేషంతో జయించలేము. ద్వేషాన్ని శాంతితోనే జయించగలం. ఇదే శాశ్వత ధర్మం.జైన ధర్మం లోనూ ఇదే ఆత్మబోధ ప్రతిఫలిస్తుంది. "అహింసా పరమో ధర్మః" అని జైన ఆగమ సూత్రాలు చెబుతున్నాయి. అహింస అంటే కేవలం శరీర హింస కాకుండా, మనసులో కోపం, ద్వేషం లేకపోవడం కూడా. క్షమతో, శాంతితోనే ఆత్మశుద్ధి సాధ్యమవుతుంది. ద్వేషం మనసును కలవరపెడుతుంది, కానీ క్షమ మనసుకు శాంతిని ఇస్తుంది.ఇలా ప్రతి మతం మనకు ఒకే పాఠాన్ని చెబుతోంది ం కష్టాలనుంచి పారిపోవడం కాదు, వాటిని సహనంతో, ధైర్యంతో ఎదుర్కోవాలి. శాంతి అనేది మనసు లోపల నుంచే పుడుతుంది. ప్రార్థన, ధ్యానం, ఆత్మనిగ్రహం, విశ్వాసం ఇవే శాంతి సాధన మార్గాలు. శాంతిగా ఉన్న మనిషి కుటుంబానికీ, సమాజానికీ, దేశానికీ ఆదర్శం అవుతాడు. అనంతుల భూమయ్యకౌన్సిలర్, విశ్లేషకుడు, సామాజికవేత్త

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**-పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.**

**జగిత్యాల ఆగస్టు30,ప్రజాజ్యోతి:**
విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఐ రవీందర్(బీర్పూర్ పోలీస్ స్టేషన్), హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ మొయినుద్దీన్(సారంగాపూర్ పోలీస్ స్టేషన్) లను శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన ఎస్పీ. శనివారం రోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు.విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ



వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.అనంతరం పదవి విరమణ పొందిన ఏ.ఎస్.ఐ రవీందర్,హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ మొయినుద్దీన్ లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఘనంగా శక్తి గణపతి ఆలయంలో గణపతి హోమం

**జగిత్యాల టౌన్,ఆగస్టు 30,ప్రజాజ్యోతి :**
జగిత్యాల పట్టణంలోని స్థానిక దరూరు క్యాంపులో కొలువై ఉన్నటువంటి శ్రీ శక్తి గణపతి ఆలయంలో శనివారం రోజున గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన గణపతి హోమం పురోహితుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఆలయ అర్చకులు కూర్మాచలం సాయి మాట్లాడుతూ హోమం ద్వారా భక్తుల కోరికలు నెరవేరటంతోపాటు విద్యార్థులకు విద్యాభివృద్ధి,ఆయురారోగ్యాలు, సిరిసంపదలు లభిస్తాయని అని అన్నారు. పూజా కార్యక్రమం అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# మహాగర్జన సన్నాహక సదస్సు విజయవంతం చేయండి

**వృద్ధుల, దివ్యాంగుల, బీడీ,చేనేత,గీత,కార్మికుల చేయూత పెన్షనర్ ల కొరకు**

**సెప్టెంబర్ 1న కోరుట్ల కు రానున్న పద్మ శ్రీ" మంద కృష్ణా మాదిగ**

**కోరుట్ల ఆగస్ట్ 30 ప్రజాజ్యోతి ప్రతినిధిః** జగిత్యాల జిల్లా కోరుట్ల మండల నాగులపేట గ్రామంలో ఆధ్వర్యంలో బీడీ కార్మికులు వృద్ధులతో సమావేశం నిర్వహించి వృద్ధుల వికలాంగుల వితంతువుల చేయూత పింఛనుదారుల మరియు బీడీ,చేనేత,గీత కార్మికుల, "సన్నాహక సదస్సు"ను విజయవంతం చేయాలని కోరారు ముఖ్య అతిథులుగా ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా ఇంచార్జి కొమ్ము శేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని జివిఎస్ గార్డెన్ లో సెప్టెంబర్ 1,న ఆసరా పెన్షన్ల పెంపు కొరకు కోరుట్ల, నియోజకవర్గ స్థాయి వృద్ధుల,వికలాంగుల "మహా గర్జన" "సన్నాహక సదస్సు" కు ముఖ్య అతిథిగా "పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా వృద్ధులు వితంతువుల వికలాంగు లతో సన్నాహక సమావేశం నిర్వహిస్తారని హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/-,లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటై 20, నెలలు గడుస్తున్న వృద్ధులను, వితంతువులను, వికలాంగులను, ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో




సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం 4, శాతం ఉద్యోగాల బర్తీ చేయాలి. వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10, లోపు సవరించాలి. ఎస్.ఆర్.డి జి.ఓ. ను తక్షణమే ఇవ్వాలి. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4, శాతం రిజర్వేషన్ కల్పించాలి, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖాదర్ భాయ్ విహెచ్పిఎస్ నాయకులు గట్ల సాయి ప్రసాద్ , ఎమ్మార్పీఎస్ నాయకులు సిద్ది సురేష్, జోగినపల్లి రామారావు, ఇల్లందుల వెంకటి, సింగిరెడ్డి గంగారెడ్డి,, బుచ్చి రాజం రాములు రాజిరెడ్డి హనుమంతు చెవుల మధ్య రవి, ఆరెల్లి లత ఈశ్వరమ్మ వనిత గంగు శిరీష లక్ష్మి మమత సుప్రియ కళావతితదితరులు పాల్గొన్నారు.

# పని చేయించుకొని పైసలు కాజేశారు

**- మాజీ సర్పంచ్ ,ఉప సర్పంచ్ ,కార్యదర్శి ,కారోబార్ పై ఫిర్యాదు**

**- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గొర్రె గుండం గ్రామస్తుడు**

**మల్యాల ,ఆగస్టు 30 ,ప్రజా జ్యోతిః** గ్రామంలోని పలు అభివృద్ధి పనులు చేయించుకొని తనకు రావలసిన పైసలను కాజేసారని గొర్రె గుండం గ్రామానికి చెందిన గుర్రం శేఖర్ గౌడ్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. 2022 సంవత్సరం బిఆర్ఎస్ పార్టీ హయాంలో గొర్రె గుండం గ్రామంలోని స్మశాన వాటిక ,డంపింగ్ యార్డ్ వంటి పనులను12 లక్షల 50వేల రూపాయల గ్రామ నిధుల తో పని పూర్తి చేయడం జరిగిందని ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే గొర్రె గుండం గ్రామపంచాయతీలో 11 లక్షల 50వేలుగా ఎంబి రికార్డ్ ఏఈ చేయగా 6,14,000 రూపాయలను గ్రామపంచాయతీ వారు చెక్కు రూపంలో తనకు ఇచ్చినట్లు సదర్ కాంట్రాక్టర్ తెలిపారు. మిగతా ఐదు లక్షల 30 వేలను తనకు ఇవ్వకూడదన్న



మోసపూరిత ఉద్దేశంతో పలు దఫాలుగా మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి, కారోబార్, మిర్యల సరిత అను ఆమె అట్టి రూపాయలను సొంత ఖర్చులకు వాడుకొని తనను గ్రామపంచాయతీ చుట్టూ తిప్పించుకున్నారని తెలిపారు. లిఖితపూర్వకంగా అట్టి రూపాయల వివరాలు కోరగా మిర్యల సరిత, కరోబార్ గంగాధర్ పలు దఫాలుగా విత్ డ్రా చేసినట్లు తెలిపారు. వారు పనిచేయకుండా వారికి ఎలా చెల్లించాలని ప్రశ్నించగా ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. కావున మోసపూరిత ఉద్దేశంతో తన డబ్బులు కాజేసిన మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ కార్యదర్శి కారోబార్ మరో ఇద్దరిపై కఠిన చర్యలు తీసుకుంటూ తన డబ్బులను తనకు చెల్లించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు, స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేష్ కుమార్ కు ఫిర్యాదు చేసినట్లు గుర్రం శేఖర్ గౌడ్ తెలిపాడు.

# గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**కోరుట్ల ఆగస్ట్ 30 ప్రజాజ్యోతి ప్రతినిధిః** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. కోరుట్ల, పట్టణ కేంద్రం లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి రోజు రాత్రి నలుగురు మండపంలోనే ఉండాలని అన్నారు. జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు పోలీసు శాఖ ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సమస్యలు ఉంటే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు పాటించాలని, ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా





పోలీసులకు సహకరించాలని కోరారు. అధికారులకు బందోబస్తు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని, మండపం వద్ద ఏర్పాటు చేసిన పాయింట్ బుక్ లను చెక్ చేయాలని సూచించారు ఎస్పీ వెంట కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి లు ఉన్నారు.

# రాజకీయ నాయకులతో సమీక్ష

**వచ్చే నెల 2న తుది జాబితా**

**ఎంపీడీఓ స్వరూప**



**కొడిమ్యాల,ఆగస్ట్ 30,(ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలకు మరో ముందడుగు పడింది.ఈ మేరకు గురువారం ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేయగా,తాజాగా కొడిమ్యాల మండల స్థాయిలో ఎంపీడీఓ స్వరూప ఆధ్వర్యంలో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటరు లిస్టుపై అభ్యంతరాలు స్వీకరించినట్లు తెలిపారు.వచ్చే నెల 2న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని ఎంపీడీఓ తెలిపారు.సీనియర్ అసిస్టెంట్ సురేష్,మండల రాజకీయ పార్టీల ప్రముఖులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల కార్య నివారణ ( ప్రివెంటివ్) అరెస్ట్



**మల్యాల, ఆగస్టు 30, ప్రజా జ్యోతి:** మల్యాల లో మండలానికి చెందిన బిజెపి నాయకులను కార్య నివారణ (ప్రివెంటివ్) అరెస్టు చేసినట్లు శనివారం మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్నారన్న సమాచారం మేరకు అందాజ నాలుగు గంటల ప్రాంతంలో మల్యాల ఎక్స్ రోడ్ వద్ద మండల బిజెపి అధ్యక్షుడు తో సహా మరికొంతమంది బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

# పెన్షన్ విద్రోహ దిన కార్యక్రమన్ని విజయవంతం చేయండి

**టీజీఈజేఏసీ జగిత్యాల శాఖ**



**కోరుట్ల ఆగస్ట్ 30 ప్రజాజ్యోతి ప్రతినిధిః** సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం కార్యక్రమం విజయవంతం చేయాలని ఉదయం 9:00 గంటలకు జగిత్యాల ఐ.డి.ఓ.సి, వద్ద నిరసన కార్యక్రమం లో పాల్గొని, తదుపరి 3:00 గంటలకు హైదరాబాద్ ఆర్టీసీ కళ్యాణ మండపంలో పాత పెన్షన్ సాధన పోరాట సభకు జగిత్యాల జిల్లాకు చెందిన సకల ఉద్యోగులు ఇట్టి కార్యక్రమలలో పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినటీజీఈజేఏసీ జగిత్యాల జిల్లా ఉద్యోగ జే.ఏ.సీ, చైర్మన్ నాగేందర్ రెడ్డి, కో – చైర్మన్ యం.డి.వకీల్, మెట్ పల్లి ఇరిగేషన్ కార్యలయం వద్ద జరిగిన ఇట్టి కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, టీజీవోస్ జిల్లా కార్యదర్శి మామిడి రమేష్ టీఎన్జీవోస్ జిల్లా సహాధ్యక్షులు మహముద్, నాయకులు విజేందర్, షాహెద్ బాబా,రవీందర్, శ్రీనివాస్ స్వామి, హరిప్రసాద్,పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## తప్పుల తడకగా ఓటర్ల జాబితా

**-బిజెపి మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్**



**కరీంనగర్ రూరల్, ఆగస్టు 30 ,ప్రజాజ్యోతి:**
గ్రామ పంచాయతీలో ప్రకటించిన ఓటర్ల జాబితా తప్పుల తడకగా ఉందని కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆరోపించారు,శనివారం కరీంనగర్ రూరల్ ఎంపీడీవోకు అభ్యంతరాలతో కూడిన వినతి పత్రాలను బీజేపీ నాయకులు అందించారు,ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ లో అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలని కోరారు,పలు గ్రామాల్లోని ఓటరు జాబితాలో చనిపోయినవారి పేర్లు దర్శనమిస్తున్నాయని ఒకే వ్యక్తి పేరుమీద రెండేసి ఓట్లు ముద్రించడం, స్థానికంగా చిరునామా లేనివారికీ ఓట్లు కల్పించడం గమనార్హం అన్నారు, ఒకే ఇంటి నెంబర్‌పై 10 నుంచి 15 వరకు ఓట్లు కల్పించడంతో పాటు వివాహమై అత్తారింటికి వెళ్లిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించలేదని కొన్ని గ్రామాల్లో వార్డుల విభజన సరిగ్గా జరగలేదన్నారు,ఇప్పటికైనా తప్పులు సవరించి బోగస్ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాండ్ల గోపాల్, దూడం శ్రీనివాస్,దామరపల్లి శివారెడ్డి, ఫ్యాక్స్ మాజీ డైరెక్టర్ సాయిల మహేందర్, కస్తూరి రాఘవేందర్ రెడ్డి, గుర్రం కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రమేష్ గండు సంజీవ్ దూడం రమేష్, రేగుల రమేష్, సాయిల వినయ్, వరి సంతోష్, కోట మునీందర్,రమేష్,నగేష్, సంజీవ్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమర్జనానికి పకడ్బంది ఏర్పాట్లు

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు ఇవ్వకూడదు..**

**ప్రశాంతంగా, సౌకర్యంగా గణేష్ నిమర్జనం చేసుకోవాలి..**

**నిమర్జనానికి ప్రజలందరూ సహకరించాలి..**

**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**







**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 30:**ఎంతో నిష్టతో నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుని నిరమర్జనానికి పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు వద్ద తగు ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్, పోలీస్ యంత్రాంగంతో , స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తొమ్మిది రోజులు భక్తి శ్రద్ధలతో పూజలు అందుకున్న గణపతి నిమర్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి ప్రాంత ప్రజలు సకాలంలో ఒక క్రమ పద్ధతి పద్ధతి పాటించి నిమర్జన ప్రక్రియను పూర్తి చేసుకుంటూ అధికారులకు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛ సంఘటనలకు తావివ్వకుండా భక్తి శ్రద్ధలతో నిమర్జనం జరుపుకోవాలని తెలిపారు. అధికారులు, పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గణేష్ నిమర్జనం సాఫీగా సాగే విధంగా చూసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎ.సి.పి గజ్జి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎ.ఈ సతీష్, సి.ఐ ప్రవీణ్, ఎస్సై లక్ష్మణ్ రావు, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల పోషణకుట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలును పర్యవేక్షించాలి

**వృద్ధులకు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 30,(ప్రజాజ్యోతి):**
వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం అనుసరించి ట్రిబ్యునల్ ఇస్తున్న ఉత్తర్వులను పాటిస్తున్నది లేనిది పర్యవేక్షించాలని, తద్వారా వృద్ధులు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.వయోవృద్ధులు, తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం 2007 అమలు తీరు, ట్రిబ్యునల్ ఉత్తర్వులు, అమలుపై వృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రుల బాగోగులు చూడడం లేదని, శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నారని బలవంతంగా ఆస్తి పత్రాల పై సంతకాలు చేయించుకుంటున్నారని రెవెన్యూ డివిజనల్ అధికారి ట్రిబ్యునల్ కు చాలా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు.వాదోపవాదాల తర్వాత వయోవృద్ధులు, తల్లిదండ్రుల సంక్షేమానికి మెయింటెనెన్స్ సొమ్ము ఇవ్వాల్సిందిగా ట్రిబ్యునల్ ఉత్తర్వులు వెలువరిస్తుందని తెలిపారు. అయితే ఈ తీర్పులను ఒకటీ రెండు నెలలు అమలు చేసి తరువాత బేఖాతరు చేస్తున్నారని కలెక్టర్ అన్నారు.అందువల్ల తల్లిదండ్రులు వయోవృద్ధులు కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని తెలిపారు. వృద్ధుల ఇబ్బందులు తొలగించేందుకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం, రెవిన్యూ, పోలీస్, సఖి కేంద్రాల నుంచి ఒక్కో అధికారి బృందంగా ఏర్పడి ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులు సక్రమంగా అమలు జరుగుతున్నది లేనిది క్షేత్రస్థాయిలో విచారించాలని అన్నారు. ఫిర్యాదు చేసిన వయోవృద్ధుల యోగక్షేమాలను ఈ బృందం పర్యవేక్షించి నివేదిక సమర్పించాలని అన్నారు. తద్వారా ఈ చట్టం పటిష్టంగా అమలు జరిగే అవకాశం ఉందని అన్నారు. అంతిమంగా అధికారులు వయోవృద్ధులకు న్యాయం చేయాలని తెలిపారు. అదేవిధంగా వయోవృద్ధుల కేసులకు సంబంధించి ఆర్డిఓ ఆధ్వర్యంలోని ట్రిబ్యునల్ లో ప్రతి శనివారం నిర్వహించే విచారణ సమయంలో ఒక పోలీస్ అధికారికి విధులు కేటాయించాలని సీపీకి సూచించారు. ట్రిబ్యునల్ జారీచేసిన విధంగా మెయింటెనెన్స్ సొమ్మును తల్లిదండ్రులకు ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఈ ఆదేశాలపై వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపి గౌస్ ఆలం, రెవెన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీసీపీ వెంకటేశ్వర్, డీసీహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్, అడిషనల్ %ణ=ణూ% రవి కిరణ్, వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు కేశవరెడ్డి, జనార్ధన్ రావు,రామేశం, రాధ పాల్గొన్నారు.

## కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా వేల్పుల రణధీర్

**కో-కో ఆర్డినేటర్ గా ఎం,ఏ అబ్దుల్ నవీద్ ల నియామకం**



**కోరుట్ల ఆగస్ట్ 30 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ల నియామకాన్ని శనివారం రోజున విడుదల చేశారు.. కోరుట్ల మండలం యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా అయిలాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల రణధీర్, కో కో ఆర్డినేటర్ గా కోరుట్ల పట్టణానికి చెందిన ఎం,ఏ అబ్దుల్ నవీద్ లు ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైనటువంటి రణధీర్,అబ్దుల్ నవీద్ లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని, యువజన కాంగ్రెస్ విభాగంలో సోషల్ మీడియాను మరింత పటిష్టంగా తయారు చేస్తూ, ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. మా నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు , మరియు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీస్ వారి సూచనలు పాటించాలి

**ఎజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.**



**జగిత్యాల, ఆగస్టు 30,ప్రజాజ్యోతి :**
వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.జిల్లా కేంద్రం లో కేంద్రం లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహకులకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు రాత్రి నలుగురు వాలంటరీలు మండపంలోనే ఉండాలని అన్నారు. జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు పోలీసు శాఖ వారిచే సూచించబడిన సూచనలు పాటించాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సమస్యలు ఉంటే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు పాటించాలని, ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. అధికారులకు బందోబస్తు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని, మండపం వద్ద ఏర్పాటు చేసిన పాయింట్ బుక్ లను చెక్ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పికెట్లను పరిశీలించి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

**2.55 కోట్లతో పలు అభివృద్ధి పనులు..**

**10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించింది..**

**18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా..**

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 30:** పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరాజు అన్నారు. శనివారం ఓదెల మండలం ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం కొలనూరు గ్రామాల్లో ?2.55 కోట్ల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు, స్కూల్ ప్రహరీ గోడలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ...కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాలను పట్టు బొమ్మలుగా తయారు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు లాంటి హామీలను నెరవేర్చమని తెలిపారు. కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. అధికారంలోని వచ్చిన వెంటనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి వైద్యానికి కలెక్టర్ ఆర్థిక చేయూత

**-క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం**

**-ఇద్దరికి కలిపి రూ. 1,75,000 అందజేత**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు**

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు - 30( ప్రజా జ్యోతి):** చిన్నారి వైద్యానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థికంగా చేయూతను అందించారు. సిరిసిల్లలోని శివ నగర్ కు చెందిన వేముల మధు దంపతులకు కవలలు (కొడుకు, కూతురు) జన్మించారు. అనారోగ్య సమస్యతో కూతురు ఆసుపత్రిలో మరణించారు. కొడుకు హైదరాబాద్ లోని దవాఖాన లో చికిత్స పొందుతున్నాడు. తమ కొడుకు వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వేముల మధు కలెక్టర్ కు విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.చిన్నారి వైద్యానికి రూ. 50 వేల చెక్కును జిల్లా సమీకృత కార్యాలయాల



సముదాయంలో అందజేశారు. చిన్నారి చికిత్సకు భరోసా ఇచ్చారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన బోనాల వెంకటేష్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. తన వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు వెంకటేష్ విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్ బోనాల వెంకటేష్ వైద్యానికి రూ. 1,25,000 ఆర్థిక సహాయం అందజేశారు. తమ బాధను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకుచిన్నారి, క్యాన్సర్ రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు కాబినెట్ గ్రీన్ సిగ్నల్

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 30, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ నెలలోనే నిర్వహించాలనే అంశానికి కాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు అధికారికంగా సమాచారం అందించనుంది. రాబోయే రోజుల్లో షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు,కార్పొరేషన్లలోఎన్నికలు జరగనున్నాయి. కాబినెట్ నిర్ణయం ప్రకారం, ఎన్నికల ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులను ఎంచుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి.

ఈ ఎన్నికల ద్వారా గ్రామీణ మరియు పట్టణ స్థాయిలో కొత్త ప్రజాప్రతినిధులు ఎన్నికై బాధ్యతలు స్వీకరించనున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి స్థానిక సంస్థల ఎన్నికలు కీలకమని మంత్రి వర్గం అభిప్రాయపడింది.

త్వరలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ పూర్తి షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది.

# పదవి విరమణ సింగరేణి అధికారికి ఆత్మీయ వీడుకోలు



**గోదావరిఖని , ఆగస్టు 30(ప్రజా జ్యోతి):** పదవి విరమణ పొందుతున్న సింగరేణి అధికారికి తోటి అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం ఆర్జీవన్ జీఎం కార్యాలయంలో యస్.ఓ.టు జియం గా పని చేస్తూ పదవి విరమణ పొందుతున్న అంజనేయ ప్రసాద్ ను రామగుండం రీజియన్ జియం క్వాలిటీ బైద్య,వివిధ శాఖల ఉన్నతాధి అధికారులు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా క్వాలిటీ జియం బైద్య మాట్లాడుతూ అంజనేయ ప్రసాద్ యస్.ఓ.టు జియం తో పాటు వివిధ పదవులు పొంది ఎంతో క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని,ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని,వారి శేష జీవితం సుఖ శాంతులు,ఆయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏజీ.ఎం సివిల్ నాగేశ్వర్ రావు,సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి క్రాంతి,ఎఐటియుసి ప్రతినిది రాజు,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఇతర అధికారులు సాయి ప్రసాద్,చిలుక శ్రీనివాస్,రాందాస్,భీమా,ధన లక్ష్మి బాయి,మోహన్ రావు సీనియర్ పిఒ హనుమంత రావు, శ్రావణ్ కుమార్,కర్ణ పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్గం చేసిన బీజేపీ నాయకులు

**ఎల్లారెడ్డిపేట, ఆగష్టు30,ప్రజాజ్యోతి:**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్గం చేశారు. బీహార్లోని ఓటరు యాత్ర సభలో మహమ్మద్ రిజ్వీ ప్రధాని నరేంద్ర మోదీ తల్లిని దూషించి నట్లు ఆరోపిస్తూ అందుకు నిరసనగా, రీజ్వీ కి వ్యతిరేకంగా బిజెపి నాయకులు రాహుల్ గాంధీ విగ్రహాన్ని దగ్ధం చేశారు. దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి,పోలీస్ కానిస్టేబుళ్లు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల కార్యదర్శి దాసరి గణేష్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు సందుపట్ల లక్ష్మారెడ్డి, బి జె వై ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మానుక కుమార్,ఎస్ సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉడుగుల యాదగిరి, నాయకులు కిరణ్ నాయక్,రంజిత్ కుమార్,వంగల రాజు యాదవ్, బుర్క వేణు,వంగల శ్రీకాంత్ లు పాల్గొన్నారు.



# నియోజకవర్గాల్లోని వివిధ గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వడి కృష్ణారావు

**కోరుట్ల ఆగస్ట్ 30 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల నియోజకవర్గం లోని కోరుట్లమెట్టుపల్లి పట్టణాలతోపాటు కోరుట్ల,మల్లాపూర్ ,మండలా ల లోని వివిధ గ్రామాల్లో ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావుపాల్గొని గణేష్ మండపాలలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయా మంటపాల వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జువ్వడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రానున్న స్థానిక సంస్థల్లో సత్తా చాటాలి


**తంగళ్ళపల్లి ఆగస్టు 30: ( ప్రజా జ్యోతి):**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల, నాయకుల సమావేశం నిర్వహించరు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఇన్‌చార్జ్‌లను నియమించినట్లు నాయకులు తెలిపారు. స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నేతలు కార్యకర్తలకు దిశానిర్దేశం చేసి, బలమైన సంఘటిత శక్తితో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, యువ నాయకులుతో సహా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 30, (ప్రజాజ్యోతి) :** ఉద్యోగ విరమణ పొందిన సిడిపిఓ కు సన్మానం ప్రభుత్వ రంగంలో అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో గుర్తింపు వస్తుందని, అప్పుడే వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ఐసిడిఎస్ కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు సిడిపిఓగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన చింతపల్లి శ్రీమతిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు.నగరంలోని పద్మనాయక మినీ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ వేడుకకు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో సిడిపిఓగా విధులు నిర్వహించిన శ్రీమతి మహిళలతో మమేకమై విధుల పట్ల అంకితభావంతో పనిచేశారని అన్నారు. ముఖ్యంగా శుక్రవారం సభలకు ఎక్కువమంది మహిళలను ఆహ్వానించి వారిలో చైతన్యం నింపారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనివార్యమని, వారు కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ సెలెక్షన్స్

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 30 ,ప్రజాజ్యోతి:**శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి మినీ అండర్/12 ఇయర్స్ బాలబాలికల సెలెక్షన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్ రావు,బసరవేణి లక్ష్మణ్ మాట్లాడుతూ పలు మండలాల్లో నుండి 150 మంది క్రీడాకారులు పాల్గొనగా సెలెక్ట్ అయిన వారు హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి సెలెక్షన్స్ ట్రైల్స్ లో పాల్గొంటారని తెలిపారు,ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ పద్మజ,ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి,కరీంనగర్ జిల్లా ఉషు అసోసియేషన్ అధ్యక్షులు భార విద్యాసాగర్,సంయుక్త కార్యదర్శి నామిలకొండ ప్రభాకర్,హ్యాండ్బాల్ కోచ్ మూల వెంకటేష్,సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.




## అకాల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని.బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



**గంభీరావుపేట 30 (ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట మండలంలో గత మూడు రోజుల క్రితం అకాల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి శనివారం పరిశీలించారు బాధిత రైతులతో మాట్లాడి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గంభీరావుపేట మండలం నర్మల డ్యామ్ నుంచి పెద్ద ఎత్తున వరద నీరు కిందికి రావడం అందులో నలుగురు రైతులు చిక్కుకొని పోవడం వల్ల మరి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా కేంద్ర రక్షణ శాఖ మంత్రి సమన్వయం చేసి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆర్మీ హెలికాప్టర్లను తెప్పించి వరదలో చిక్కుకున్న అయిదుగురు బాధితులను కాపాడారు అదేవిధంగా వరదల్లో కొట్టుకుపోయిన నాగయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు మానేరు వాగు యొక్క ప్రవాహానికి పరివాహ ప్రాంతంలో ఉన్న రైతుల పొలాలన్నీ సేద్యం చేసుకునే విధంగా లేకుండా పోవడంతో ప్రభుత్వ అధికారులు పంట ఎంత నష్టపోయిందో అంచనాలు వేయా అని అన్నారు ప్రభుత్వం వారిని ఆదుకోవాలి అని భారతీయ జనతా పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తన్నామని అన్నారు స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ప్రజలకు అందుబాటులో ఉండి భరోసా కల్పించాలని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ సీనియర్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజిత్ హుస్సేన్ నాయకులు రాజేందర్ రెడ్డి రాజు గౌడ్ రైతులు %దీయజూ% నాయకులు వంతడుపుల సుధాకర్ మోహన్ నాగరాజు రాజిరెడ్డి నాగరాజు గౌడ్ రవీందర్ డాక్టర్ సత్యనారాయణ రవీందర్ కిషన్ రావు శ్రీనివాస్ చంద్రం యాదవ్ పూల్య నాయక్ భాస్కర్ నాయక్ కృష్ణ కాంత్ నారా గౌడ్ ఎల్లం అనిల్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బొవేరా స్మారక ఉపన్యాసపురస్కార ప్రధానం వాయిదా

### -బొవేరా సంస్థల అధ్యక్షుడు బోయినపల్లి హనుమంతరావు

**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 30, (ప్రజాజ్యోతి) :** బొవేరా 105వ జయంతి, సారస్వత జ్యోతి మిత్రమండలి స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబర్ 2న నిర్వహిస్తున్నబొవేరా స్మారక ఉపన్యాసం, కవిత పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాలను వాయిదా వేస్తున్నట్లు బొవేరా సంస్థల అధ్యక్షుడు బోయినపల్లి హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు,అనిశ్చిత వాతావరణ పరిస్థితులు,వినాయక నవరాత్రి ఉత్సవాలకారణంగా ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ మాసానికి వాయిదా వేసినట్లు ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.కార్యక్రమ ఆహ్వానితులు, అతిథులు,బొవేరా అభిమానులు,ఈ మార్పును గమనించాలని, అసౌకర్యానికి మన్నించాలని కోరారు. తిరిగి ఈ కార్యక్రమం నిర్వాహక తేదీలను పత్రికా ముఖంగా ప్రకటించనున్నట్లు వెల్లడించారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

### రాహుల్ గాంధీ వాక్యాలు హేయమైనవి: బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు

### రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలి: జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు కోల అంజి



**తంగళ్ళపల్లి, ఆగస్టు 30:(ప్రజా జ్యోతి):** ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు హేయమైనవి అని మండల బీజేపీ అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు తీవ్రంగా విమర్శించారు. బీహార్ పర్యటనలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు తల్లిదండ్రుల గౌరవాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ ప్రధాని మోదీ తల్లిపై ఎవరైనా అనుచిత వాక్యాలు చేస్తే చూస్తూ ఊరుకోము. మరోసారి ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది అని హెచ్చరించారు.జిల్లా కౌన్సిల్ సభ్యుడు కోలా ఆంజనేయులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.వ్యక్తిగత దూషణలు చేయడం రాజకీయ నైతికతకు విరుద్ధం. పార్టీ పరంగా విభేదాలు ఎన్నికల్లో చూపించుకోవాలి కానీ కుటుంబాలను దూషించడం తగదు. మేమూ దూషణలకు దిగొచ్చు, కానీ మా పార్టీ సిద్ధాంతం అలాంటి సంస్కారాన్ని నేర్పలేదు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజురావు, మండల ప్రధాన కార్యదర్శి ఇటుకల రాజు కోస్నీ వినయ్ యాదవ్, రెడ్డిమల్ల ఆశీర్వాద్, సిలివేరి ప్రశాంత్, కాలి చరణ్, ఇటుకల మహేందర్, మధుసూదన్, మీరలా ఎల్లయ్య, నాగుల శ్రీనివాస్, సురేష్ రెడ్డి, కర్నె గణేష్, గోనపెల్లి శ్రీనివాస్, జిందం సంతోష్, బండారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ఎం తో ఉపాధ్యాయులకు విద్యార్థులకు చాలా ఉపయోగం

**రాజన్నసిరిసిల్ల 30 (ప్రజా జ్యోతి ):**
సిరిసిల్ల పట్టణంలోని గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం రోజున ఉదయం 9:30 లకు మండల్ మండల స్థాయి టీఎల్ఎం మేళాను జిల్లా సెక్ట్రోలర్ ఆఫీసర్ శైలజ ప్రారంభించారు . ఈ సందర్భంగా జిల్లా సెక్ట్రోలర్ ఆఫీసర్ శైలజ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు టిఎల్ఎం ద్వారా సులభతరంగా విద్యను బోధించవచ్చు. విద్యార్థులు సునాయాసంగా విద్యను అభ్యసించవచ్చునని ద్వారా తొలి మెట్టు విజయం సాధించవచ్చునని ఆమె అన్నారు .విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడానికి చాలా ఉపయోగపడుతుందని విద్యార్థుల అభ్యసనానికి తొలిమెట్టది పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి దూస రఘుపతి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వము ఎంతగానో కృషి చేస్తుందని ,సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు శుముకమైన మార్గంలో విద్యను అభ్యసించే విధంగా బోధించాలని విద్యార్థులకు సూచించారు .స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాంప్లెక్స్ నిర్వహణ అధికారి శారద మాట్లాడుతూ ప్రతి పాఠశాల ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా టి ఎల్ ఎం ప్రదర్శించి విద్యాభివృద్ధికి పాటుపడాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు మోతీరామ్ ,సుభాష్ రెడ్డి ,భూపతి , అజయ్ ఆంజనేయులు, మల్లేశం, సి ఆర్ పి లు దేవయ్య ,ఉపేందర్, సత్యకుమారి, సబితా, వెంకట్ సామి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అభినందన సమావేశం



**చొప్పదండి, ఆగస్టు 30(ప్రజా జ్యోతి):**
చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఇనుగుర్తి సత్యనారాయణ ఉద్యోగ విరమణ అభినందన సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఈఓ పి. మోహన్, మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, కృష్ణవేణి కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సత్యనారాయణ సేవలు అభినందనీయం అని,తను కష్టపడే మనస్తత్వం, క్రమశిక్షణ,సహనం వల్లనే ఇంతటి ఘనతను సాధించి అందరి అభిమానాన్ని చూరగొన్నారని కొని యాడారు. సాంబయ్య మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్ల ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని, వృత్తిపట్ల అంకితభావంతో కృషిచేసిన ఉపాధ్యాయులు విద్యార్థుల హృదయాలలో చిరస్థాయిగా నిలచిపోతారని అన్నారు. పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, వీరి మార్గ నిర్దేశనం నేటి తరానికి ఎంతైనా అవసరమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు సత్యనారాయణ ఎనలేని సేవలు అందించారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సత్యనారాయణను ఘనంగా సన్మానించారు.

# యాజమాన్యం ఆధిపత్యం, కార్మికుల అవస్థలు

### -టెక్స్టైల్ పార్కులో సమ్మె 12వ రోజు-కూలీ పెంపు వరకు పోరాటం కొనసాగింపు

### -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాముల రమేష్ చంద్ర



**తంగళ్ళపల్లి ఆగస్టు 30:(ప్రజా జ్యోతి):**
తంగళ్ళపల్లి మండలం టెక్స్టైల్ పార్కులో వేతనాల పెంపు కోసం కార్మికులు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరింది. రోజుకు కనీసం వెయ్యి రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్మికులు రోడ్డుపైకి వచ్చి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు శ్రీరాముల రమేష్ చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్డర్ వస్త్రానికి మీటర్కు 20 రూపాయల లాభం తీసుకుంటున్నా, యాజమాన్యం కార్మికుల కూలీ పెంచడంలో ముందుకు రాకపోవడం దుర్మార్గం అని విమర్శించారు. అలాగేసిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ హిందువులు బంధువులు అంటూ ప్రజల సమస్యల నుండి దృష్టి మళ్లిస్తూ తన రాజకీయ జీవితం పబ్బం గడుపుకుంటున్నారని మరి ఈ కార్మికులందరూ హిందువులు కాదా కార్మికుల ఆకలి కేకలు మీకు వినపడవా అని ప్రశ్నించారు. సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కె.కె. మహేందర్ రెడ్డి యాజమాన్యంతో చర్చలు జరిపి కార్మికులకు న్యాయం చేయాలని సూచించారు. కూలీ పెంపు జరగకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని, పార్కులో కూలీ పెంచే వరకు సమ్మె కొనసాగుతుందని కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోటెక్స్టైల్ పార్క్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూచన శంకర్, జెల్ల సదానందం, కారంపూరి మహేష్, కనుకయ్య కిషన్, శ్రీకాంత్, సంపత్, శ్రీనివాస్, వెంకటేష్, మహేష్, ఆంజనేయులు, భాస్కర్, సత్యనారాయణ, రమేష్, అంబదాస్, రాజేష్, శంకర్, వేణు, రాజశేఖర్, రవి తదితరులు.ు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం



**చొప్పదండి, ఆగస్టు 30(ప్రజా జ్యోతి):** రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి పైన బీహార్ లో జరిగిన ఒక సభలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగాచొప్పదండి పట్టణ బీజేపీ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని మోదీ తల్లి గురించి అసభ్యకర వ్యాఖ్యలు , దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికి చేరుకుందన్నారు. ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మోడీ తల్లి పై రాహుల్ గాంధీ బీహార్లో నిర్వహించిన సభా వేదికగా ప్రధాని మోదీ తల్లిపై దూషణలు చేసినందున ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిచేపూరిసత్యనారాయణ,మాజీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, జిల్లా కౌన్సల్ మెంబర్ గుండేటి శివ శంకర్, పట్టణ నాయకులు జిట్టా కుమార్,తడూరి రామకృష్ణ,అనుమాండ్ల కోటేష్,వడ్లూరిసుధాకర్ ,గంగారాం,రాజేందర్,కళ్యాణ్,ఆదిత్య,రాకేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్నకొండలో పౌర హక్కుల దినోత్సవం



**చొప్పదండి, ఆగస్టు 30(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంఆర్నకొండ గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. తహశీల్దార్ పి.నవీన్ కుమార్ మాట్లాడుతూ పౌరహక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతోమెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వేణుగోపాల్, నాయబ్ తహశీల్దార్ వి.శ్రీనివాస్ , ఎండి. రహీమ్ గుర్దవార్, అంబేద్కర్ సంఘం నాయకులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధులురాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎంపీ ఓ మహమ్మద్ హరి పు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 30:**సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎంపీ ఓ మహమ్మద్ హరి పుప్రజలకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామాన్ని శనివారం రోజున ఆయన సిబ్బందితో కలిసి సందర్శించారు రోడ్డుకు ఇరువైపులో గల చెత్త చెదారాన్ని ముళ్ళకంచెలను సిబ్బందితో తొలగించి శుభ్రం చేయించారు పారిశుద్ధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి షాబుద్దీన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మ్యాస్ సైన్స్ క్విజ్ క్లబ్బు మండల స్థాయి టాలెంట్ టెస్ట్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 30:**కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎం ఆర్ సి భవన్ లో ప్రధానోపాధ్యాయురాలు సునీత ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు ఇందులో మల్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరి చి మొదటి స్థానాన్ని పొందారు మండల ఇన్చార్జిలుగా బి జయప్రకాష్ ఎం సంతోష్ కుమారులు ఇన్చార్జిలుగా వ్యవహరించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాధికారి సిరిమల మహేష్ ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి



**చొప్పదండి, ఆగస్టు 30(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల బి జె పి అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో శనివారం ఆర్నకొండ లో రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తన దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ లో పాల్గొన్న సభా వేదికపై నుంచి ప్రధాని మోదీ మాతృమూర్తిని దూషిస్తూ , అసభ్యకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ కుసంస్కారానికి నిదర్శనమని అన్నారు. ప్రధాని మోదీ తల్లి గురించి అసభ్యకర వ్యాఖ్యలు , దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నదన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు.రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీ తల్లి పేదరికంలో నుంచి వచ్చినా విలువలు నేర్పారని, అందువల్లే మోదీ ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు. ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందని మహేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ మండలాధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి ,మొగిలి సారయ్య, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, పెద్ది వీరేశం, ఎడ్ల సురేష్, దామెర మధుసూదన్ రెడ్డి, సాదుల రమేష్, కుక్కల అంజయ్య, గుండె వెంకటేష్ గసికంటి రవి , గొల్లపల్లి మునీందర్, కడారి హనుమంతు, మడ్డి పరశురాములు, దీకొండ అశోక్, యముండ్ల ఐక్కయ్య, ఇరుకుల్ల బాబు, జక్కుల జనార్ధన్, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం చేసిన విద్యార్థులు

**కోనరావుపేట: ఆగస్టు.30(ప్రజా జ్యోతి)** మండలం లోని సుద్దాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏడు సంవత్సరాలుగా విద్యాబోధన చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు చొప్పదండి రవీందర్ పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు శాలువా గణపతి మేమెంటో తో ఘనంగా సన్మానించారూ ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయురాలు రమ్య సభాధ్యక్షత వహించగా అతీతులుగా మండల విద్యాధికారి మురళీ నాయక్ ముఖ్య అతితులుగా కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ కచ్చకాయల ఎల్లయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానోధ్యాయుడు రవీందర్ పాఠశాలకు చేసిన సేవలు అద్భుతమైనవి అని కొనియాడారు పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో గురుతర బాధ్యత చాల గొప్పదన్నారు పేద విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలలో చదువుతారని విద్యార్థులు పేదరికం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని విద్యార్థులు మంచిగా చదివి తే అంబెద్కర్ లాగా కలెక్టర్ ఎస్పీ లాగా ఉన్నత స్థాయిలో ఉంటారన్నారు ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చెర్మన్ కాషవేణి మహేష్ ,మాజీ



సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి శంకర్ , కచ్చకాయల బాలరాజు , మాజీ ఉపసర్పంచ్ ఎరవెల్లి నాగరాజు ఉప్పుల ఆంజనేయులు బుషివాని ప్రయివేట్ పాఠశాల కరస్పాండెంట్ దాసు, కచ్చకాయల మహేష్ సెస్ ప్రతినిధి వంగాల భూమేష్ గౌడ్ మాజీ విద్యాకమిటీ చైర్మన్ లు ఎరవెల్లి విజయ్ ,దొబ్బల నరేష్ , అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు దొబ్బల లత , కాదాసు నర్సయ్య , దొబ్బల లింగయ్య , పుట్ట నర్సయ్య , ఉపాధ్యాయుల బృందం , విద్యార్థులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

**చిగురుమామిడి, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ శనివారం చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ (%జజుచీూ%)లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామాల వారీగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్ , పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఎస్సై పి . సాయికృష్ణ మరియు అతని సిబ్బందిని పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ ఎస్సై సాయికృష్ణ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం

### రాహుల్ గాంధీ అనుచిత వాక్యాలు హేయమైనవి

### బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ

**కొనరావుపేట: ఆగస్టు.30(ప్రజా జ్యోతి)**



ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కొనరావుపేట బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ విమర్శించారు బీహార్ ఎన్నికల పర్యటనలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కోనరావుపేట మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరగొని సురేష్ గౌడ్ కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ జలంధర్ జింక వెంకటి నోముల భాస్కర్ పొన్నం మహేష్ వేణు బోయిని నరసయ్య మైపాల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### ఎంపీడీవో రాజేశ్వరి



**రామడుగు,ఆగస్టు 30(ప్రజా జ్యోతి)** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల పాలనాధికారిని రాజేశ్వరి ఆదేశించారు. ఈ సందర్భంగా రామడుగు మండల కేంద్రంలోని బిసి వసతి గృహాన్ని శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదిలో నిల్వచేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు.అలాగే పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ హాస్టల్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మానేరు వాగులో గుర్తుతెలియని మృతదేహం

**తంగళ్ళపల్లి ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామ శివారులోని మానేరు వాగులో ఒక గుర్తుతెలియని మగవ్యక్తి మృతదేహం కొట్టుకొచ్చింది. వయసు సుమారు 55,60 ఏళ్ల మధ్య ఉండవచ్చని పోలీసులు తెలిపారు.ఈ విషయాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి మూడం ప్రశాంత్ పోలీసులకు తెలియజేయగా, ఎస్ఐ ఉపేంద్ర చారి ఆధ్వర్యంలో పోలీసులు మానేరు వాగు వద్ద పంచనామా నిర్వహించారు. అనంతరం వైద్యులు అక్కడకే వచ్చి మృతదేహంపై పోస్టుమార్టం చేశారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో అక్కడికక్కడే ఖననం చేశారు.మృతుడు సుమారు నెల రోజుల క్రితమే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఎవరైనా ఈ మృతదేహాన్ని గుర్తిస్తే తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

# అన్నదాన కార్యక్రమం



**కొనరావుపేట: ఆగస్టు.30(ప్రజా జ్యోతి)** వినాయక నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో మేఘ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇ కార్యక్రమంలో అన్నదాన దాతగా న్యాలకొండ శశంక రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## యూరియా కోసం గణపతి భజనతో వినూత్న రీతిలో రైతుల ధర్నా

**- మద్దతుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



గణపతిబప్పా మోరియా కావాలయా యూరియా అంటూ పాత పెట్రోల్ బంక్ చౌరస్తా మార్మోగింది. యూరియా కోసం గణపతి విగ్రహంతో భజన చేస్తూ వినూత్న రీతిలో రైతులు శనివారం ధర్నా చేపట్టారు. రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు, వ్యవసాయ అధికారుల వైఖరిని నిరసిస్తూ పెద్దపల్లి – కాటారం ప్రధాన రహదారి మంథని పాత పెట్రోల్ బంకు చౌరస్తా లో ప్రభుత్వం సరిపడ యూరియా సరఫరా చేయాలనే డిమాండ్‌తో రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడి విగ్రహంతో ధర్నా నిర్వహించారు. గణపతి బప్పా మోరియా... కావాలయ్య యూరియా అనే నినాదంతో విఘ్నేశ్వర స్వామికి భజన చేసి యూరియా బాధలను తీర్చాలంటూ స్వామివారిని వేడుకున్నారు. ఎరువుల దుకాణాల్లో దళారులకు లింకు పెట్టి అక్రమంగా యూరియా విక్రయిస్తున్నారని రైతులు ఆరోపించారు. చివరకు రైతులకు యూరియా బస్తాలు ఇస్తామంటూ చెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం రైతు సేవా కేంద్రం ఎదుట యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడిన రైతులకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్స్ అందజేశారు.

## మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు-30:** ఉద్యోగాలు ఇప్పిస్తామని జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం జిల్లాలోని ఏ ప్రభుత్వ శాఖ పరిధిలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతులలో నియామకాలు జరగడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒకవేళ వివిధ అవసరాల పై తాత్కాలిక ప్రాతిపదికన ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ పద్ధతులలో నియామకాలు చేపడితే కలెక్టర్ ఆధ్వర్యంలో అర్హతలు పరిశీలించి, పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతులలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది దళారులు అమాయకుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందని, నియామక ప్రక్రియలో డబ్బుకు, సిఫార్సులకు ఎక్కడ ఆస్కారం ఉండదని, ప్రజలు ఎవరు అనవసరంగా దళారులను నమ్మి మోసపోవద్దని, అనవసరంగా డబ్బును కోల్పోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యూరియా కోసం రైతుల ఆందోళన

**రామగిరి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) :**



రామగిరి మండలం లొంక కేసారం గ్రామంలో యూరియా ఎరువుల కొరత రైతులను ఆందోళనకు గురిచేసింది. గ్రామంలోని కేడీసీఎంఎస్ కేంద్రం వద్ద పెద్ద సంఖ్యలో రైతులు చేరి యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఏవో శ్రీకాంత్ రైతులతో మాట్లాడారు. త్వరలోనే గ్రామానికి యూరియా లోటు తీరుస్తామని, అవసరమైన ప్రతి రైతుకూ అందజేస్తామని హామీ ఇచ్చారు. రైతులు మాట్లాడుతూ ఇప్పటికే పంటలపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం, యూరియా అందక మరింత కష్టాల్లో పడుతున్నాం. వెంటనే సరిపడా ఎరువులు అందజేయాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి

**సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..**

**నవాబుపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పనుల జాతర పనుల సమీక్ష...**

**కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామంటున్నా ఇందిరమ్మ లబ్ధిదారులు..**



**చిగురుమామిడి ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పనుల జాతరలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,జరిగిన పనులపై సమీక్ష నిర్వహించారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున గ్రామంలోని పలు వార్డులో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను,ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎవరు అధైర్య పడద్దని చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు రెండు లక్షల రుణమాఫీ,5వందల గ్యాస్ సబ్సిడీ,200యూనిట్ల ఉచిత విద్యుత్ తదితర పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని చెప్పారు.గ్రామాల్లో లక్షలాది రూపాయల విలువ చేసే సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్ల అధికారంలో ఉండి ప్రజలను పట్టించుకోలేదని, ఏ ఒక్క పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ రేషన్ కార్డులు తదితర పథకాలు ఇవ్వలేదని మండిపడ్డారు.ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ నరేందర్ సింగ్,పచ్చిమట్ల జగన్,అందె సురేష్,ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందె మేకల పరుషరాములు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ షాబోద్దీన్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కాంతాల మహిపాల్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతుబుద్దీన్ సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు వంగ కనకయ్య,వంటకాల సంపత్ రెడ్డి, పీచు మల్లారెడ్డి,గాదాపాక సునీల్, సందబోయిన సంపత్ యాదవ్,ఎలగందుల లక్ష్మణ్, కానవేణి శివకుమార్,సంపత్ యాదవ్,తాజామాజీ ప్రతినిధులు శ్రీమూర్తి రమేష్,సుద్దాల ప్రవీణ్, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు కొక్కిస శ్రీనివాస్,మండల సీనియర్ నాయకులు పోలు శ్రీనివాస్ ఖాతా తిరుపతి,సాంబారి బాబు,జైపాల్ రెడ్డి,కొండల్ రెడ్డి,ఠాగూర్ దిలీప్ సింగ్,గుళ్ళ రాజు,యాదగిరి మండల యువజన నాయకులు వర్కోలు సంతోష్,గొట్టె రఘుబాబు, జిల్లెల్ల రమేష్,బోయిని ప్రశాంత్,మేకల రాజేందర్,కాషాపాక సంపత్, బోయిని చింటు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కరీంనగర్ పట్టణంలో ఫుడ్ సేఫ్టీ విభాగం తనిఖీలు

**పలు బేకరీలలో అనేక లోపాలు బహిర్గతం**




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 30, (ప్రజాజ్యోతి)** కరీంనగర్ పట్టణంలో ఆహార భద్రత ప్రమాణాల అమలు కోసం ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులు శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఖలీల్, గజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ రోహిత్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అంకిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో పలు రెస్టారెంట్‌లు, బేకరీలు,హోమ్ ఫుడ్ సెంటర్‌లలో అనేక లోపాలు బయటపడ్డాయన్నారు.నారాయణి బేకరీ, ముకరంపుర లోగల కేక్ స్పాంజ్ తయారీలో న్యూస్‌పేపర్ వినియోగం గుర్తించి, బటర్ పేపర్ వాడాలని సూచనలు జారీ చేశామని,ఎక్స్‌పైర్ అయిన ఫుడ్ కలర్స్, బాదం మిల్క్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని పారవేశామన్నారు .కేక్స్‌పై తయారీ తేదీ, గడువు తేదీ లేబులింగ్ లేకపోవడంపై నోటీసులు జారీ చేశామని,టర్నింగ్ పాయింట్ స్వగృహ హోమ్ ఫుడ్స్, ముకరంపుర లోగల కిచెన్‌లో అపరిశుభ్రత, దుర్వాసన సమస్యలు గుర్తించామని,టీపీసీ మీటర్ ద్వారా ఆయిల్ నాణ్యత తనిఖీ చేయగా, టెస్ట్‌లో ఫెయిల్ అయిన 5 లీటర్ ఆయిల్‌ను పారవేశామన్నారు.సిబ్బంది ఆహార భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం గమనించామన్నారు.కల్పన బేకరీ అండ్ స్వీట్ హౌస్, మార్కెట్ రోడ్ లో ఎక్స్‌పైర్ అయిన ఫుడ్ కలర్స్, వనస్పతి పాకెట్లు, కలర్డ్ చాక్లెట్స్, వర్మిసెల్లి ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని పారవేశామన్నారు.స్వీట్స్‌ను సరిగా నిల్వ చేయకపోవడం, కేక్స్ మరియు స్నాక్స్‌పై తయారీ/ఎక్స్‌పైరీ తేదీలు లేకపోవడం గుర్తించామన్నారు.ఈ తనిఖీల అనంతరం సంబంధిత ఫుడ్ బిజినెస్‌లకు నోటీసులు జారీ చేసి, లోపాల సవరణకు సూచనలు ఇచ్చారు. అలాగే వీటిపై అడ్జుడికేషన్ ఫైలింగ్ చేసి, జరిమానాలు విధించే ప్రక్రియ ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.మొత్తం మీద పట్టణంలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డుకు ఇరు వైపులా ఎత్తైన మొక్కలను నాటాలి

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**7 రోజులలో 40 వేల మొక్కల అవెన్యూ ప్లాంటేషన్ పూర్తి చేయాలి**

**వనమహోత్సవం కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఆగస్టు-30:** జిల్లాలోని రోడ్లకు ఇరు వైపులా ఎత్తైన మొక్కలు నాటి గ్రీనరీ పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వన మహోత్సవం కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమం క్రింద జిల్లాలో గ్రీనరీ పెంచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 7 రోజులలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రోడ్లకు ఇరు వైపులా 40 వేల వరకు ఎత్తయిన మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. మొక్కల సంరక్షణ కోసం సహాయ కర్ర, టీ గార్డ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలకు రెగ్యులర్ గా నీటి సరఫరా జరిగేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు ఎండి పోతే వెంటనే రిప్లేస్ చేయాలని అన్నారు. మొక్కల సంరక్షణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా అటవీ అధికారి శివయ్య, డిపిఓ వీర బుచ్చయ్య , ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఇంటర్వ్యూ

**పెద్దపల్లి జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి సంగీత**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు -30:** సెప్టెంబర్ 1న స్వామి రామానంద తీర్థ రూరల్ సంస్థలో పని చేయుటకు ఆసక్తి అర్హత గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి రామానంద తీర్థ సంస్థ నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు జాబ్ ఇంటర్వ్యూ %�డ% నైపుణ్య శిక్షణ చేపట్టారని అన్నారు. నిరుద్యోగ గ్రామీణ గిరిజన యువతి యువకులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థుల వయసు 15 నుంచి 30 సంవత్సరాల లోపు ఉండాలని అన్నారు. అకౌంట్స్ అసిస్టెంట్ (టాలీ) పోస్టుకు బీకాం , కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్ పోస్టుకు ఇంటర్, ఆటోమొబైల్ టూ వీలర్ సర్వీసింగ్ కు 10వ తరగతి, సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ %�డ% సర్వీస్ కు 10వ తరగతి/ఐటిఐ ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ఈ ఉద్యోగాలు అన్నింటికీ 105 రోజుల వ్యవధిగల శిక్షణ సమయం ఉంటుందని అన్నారు. ఆసక్తిగల నిరుద్యోగ గిరిజన యువత యువకులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఆధార్ కార్డు రేషన్ కార్డు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులతో సెప్టెంబర్ 1 న యాదాద్రి జిల్లా పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ రూరల్ సంస్థ లో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా విద్యావ్యవస్థ

**- పెండింగులో రూ.8,700కోట్ల ఫీజు బకాయిలు**

**- ఏబివిపి రాష్ట్ర సంయుక్తకార్యదర్శి రాకేష్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి (ఆగస్టు30)** హాస్టల్లో విద్యనభ్యస్తిస్తున్న విద్యార్థులకు కనీసం నాణ్యమైన భోజనాన్ని అందించడంలో తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ విమర్శించారు. పెద్దపల్లిలోని సిరి ఫంక్షన్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంతరెడ్డి విద్యారంగాన్ని అస్థవ్యస్థం చేసి పడేశారని, రూ. 8,700 కోట్ల ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్సుమెంటు పెండింగులో ఉన్నాయని, వాటిని విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అనేకమార్లు ప్రభుత్వాన్ని కోరినా ఫలితంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలరుషిప్పులు, ఫీజు రీయింబర్సుమెంటు అందక కళాశాల యాజమాన్యాలు ఫీజులను విదార్థుల నుండి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి పరిష్కరించాల్సిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు. అనుమతులు లేకుండా ప్రయివేటు కార్పోరేట్ పాఠశాలలు నడుస్తున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యాసంస్థలకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. జిల్లావ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లలో వసతులు సరిగాలేని కారణంగా అద్దెభవనాల్లోని ఇరుకుగదుల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకుండా తాత్సారం చేస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో భోధన, భోధనేతర సిబ్బంది లేకపోవడం వల్ల విద్యార్థులే పాఠాలను చదువుకోవాల్సిన దౌర్భాగ్యమైన స్థితికి తెలంగాణా రాష్ట్రం దిగజారిందని ధ్వజమెత్తారు. గురుకులాల్లో నిత్యకృత్యంగా మారిన ఫుడ్ పాయిజన్ పరిస్థితిలను ప్రభుత్వం అరికట్టలేక పోయిందని ఆక్షేపించారు. సకాలంలో ఫీజులు అందక డిగ్రీ కళాశాలలు మూసివేయబడ్డాయని దీనికి కారణం ప్రభుత్వ మొండి నిద్రేనన్నారు. తక్షణమే విద్యా సంస్థలను, విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని, లేనిపక్షంలో భారీ ఉద్యమాలతో ప్రభుత్వ పథనానికి శ్రీకారం చుడతామని రాకేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నగర కార్యదర్శి అజయ్, స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ రాష్ట్ర కో-కన్వీనర్ మారం సందీప్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 7 లోపు వివిధ శాఖల సంపూర్ణ సమాచారం అందించాలి

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు-30:** సెప్టెంబర్ 7 లోపు వివిధ శాఖల సంపూర్ణ సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డి.ఎం.ఎఫ్.టి బేస్ లైన్ సర్వే పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, డి.ఎం.ఎఫ్.టి బేస్ లైన్ సర్వేలో భాగంగా విద్యాశాఖ, ప్రణాళిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా ఆసుపత్రి, వ్యవసాయ శాఖ, హౌసింగ్, పశు సంవర్ధక శాఖ పరిధిలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ అంశాలతో కూడిన సంపూర్ణ సమాచారం వివరాలను సెప్టెంబర్ 7 లోపు అందించి బుక్ లెట్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ ఈ ఇంట్రా గంగాధర శ్రీనివాస్, డి డబ్ల్యు ఓ వేణుగోపాల్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన పోలీసులకు సన్మానం

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 30 ,ప్రజాజ్యోతి:**




కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో పని చేసిన ముగ్గురు పోలీసు అధికారులు శనివారం పదవీ విరమణ పొందగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన జె . రాజయ్య, సి ఎస్ బి లో ఎస్సైగా పనిచేస్తున్న ఎంఏ మజీద్,గంగాధర పిఎస్ లో ఎస్సైగా పనిచేస్తున్న పి బాపులు ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ,భీం రావు రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరు వ్యక్తుల బైండోవర్




**కరీంనగర్ క్రైం, ఆగస్టు 30,ప్రజాజ్యోతి:** కరీంనగర్ కు చెందిన ఇద్దరు వ్యక్తులను శనివారం తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు,ఈ సందర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వాంఖడే మోహన్(25),ముక్కెర అర్జున్(35)అనే ఇద్దరు రెండు రోజుల క్రితం బొమ్మకల్ గ్రామా శివారులో అర్ధరాత్రి రోడ్డు పై మద్యం త్రాగి న్యూసెన్స్ చేస్తూ దారివెంట వెళ్లే సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు,శాంతి భద్రతల దృశ్య వారిని శనివారం రూరల్ తాసిల్దార్ ఎదుట రూ.లక్ష స్వంత పూచికత్తు బైండోవర్ చేసినట్లు సీఐ తెలిపారు,శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు,

# కొండ సుజాతకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అవార్డు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి),ఆగస్టు 30: పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త,గౌడ సంఘం మహిళా నాయకురాలు కొండ సుజాతకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అవార్డు లభించింది.ఈ అవార్డును మాజీ మంత్రి,తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమన్న చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమాజానికి, ముఖ్యంగా గౌడ సామాజిక వర్గానికి సుజాత చేసిన సేవలను కొనియాడారు.విద్య,మహిళా సాధికారత,సామాజిక కార్యక్రమాల్లో ఆమె కృషి అభినందనీయమన్నారు.గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమన్న మాట్లాడుతూ సుజాత వంటి మహిళా నాయకురాళ్ళు సంఘంలో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ అవార్డు ఆమెకు మరింత స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అవార్డు అందుకున్న కొండ సుజాత మాట్లాడుతూ తనకు ఈ గౌరవం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.గౌడ సంఘం,శ్రీనివాస్ గౌడ్,సోమన్నలకు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా సమాజ సేవలో చురుకుగా పాల్గొంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘం నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.సుజాతకు అవార్డు లభించడం పట్ల వారంతా హర్షం వ్యక్తం చేశారు.

# ఫెర్టిలైజర్ షాపుల అధిక వడ్డీ దందా

**- పట్టించుకోని అధికారులు - అప్పుల బారిన రైతన్నలు**

మంథని, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) : మంథని డివిజన్ లో గల మండలాల్లోని పలుగ్రామాల్లో రైతుల నిస్సహాయ పరిస్థితిని ఆసరాగా చేసుకున్న కొందరు ఫెర్టిలైజర్ షాపులు దందా నడుపుతున్నారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. సాగు సీజన్‌లో పంటల పెరుగుదలకు అత్యవసరమైన యూరియా, డీఏపీ వంటి ఎరువులు అందక రైతులు ఇబ్బందులు పడుతుండగా, వారి భూముల పాసుబుక్కులను తనఖా పెట్టించుకుని అప్పుగా ఎరువులు ఇచ్చి అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారన్న వాపో వెల్లువెత్తోంది. రైతులు ఇప్పటికే పెట్టుబడుల కోసం అప్పుల బారిన పడుతుంటే, ఎరువుల కోసం మరోసారి దోపిడీకి గురవడం వారి ఆర్థిక పరిస్థితిని మరింత దెబ్బతీస్తోంది. అంతేకాకుండా పాసుబుక్కులను బంధనంగా పెట్టుకుని ప్రభుత్వం పంపిణీ చేసే యూరియా వంటి ఎరువులను పక్కదారి మళ్లిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సహాయం కావాల్సిన సమయంలో దోపిడీ ఎదురవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ, "ప్రభుత్వం సబ్సిడీతో ఇచ్చే ఎరువులు మాకు చేరేలోపే దుకాణాల వద్ద దందాకు గురవుతున్నాయి, వడ్డీల బరువుతో మేము మగ్గిపోతున్నాం" అని వాపోతున్నారు. అయితే ఇన్ని ఆరోపణలు



వినిపిస్తున్నప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఫెర్టిలైజర్ షాపుల వద్ద నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ దందాపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. రైతుల పాసుబుక్కులు బందీలుగా మారి, అప్పుల బారిన పడుతున్న దుస్థితి కొనసాగుతుండగా అధికారులు మౌనం పాటించడం రైతాంగాన్ని మరింత నిరాశకు గురిచేస్తోంది.

# త్రివేణి సంగమం వద్ద గోదావరి ఉగ్రరూపం

**కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారి**



కాళేశ్వరం.ఆగస్టు 30,ప్రజాజ్యోతి: త్రివేణి సంగమం కాళేశ్వరం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. తెలంగాణ తోపాటు మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు ఉబయ గోదావరి నది ప్రాణహిత నదులు కాళేశ్వరం పుష్కర ఘాట్ ను తాకుతూ 12.60మీటర్ల ఎత్తులోఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.దింతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.అన్నారం బ్యారేజ్ లోకి 8.6లక్షల క్యూసెక్కుల నిరుచేరడం తో 66గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేశారు, దిగువన వున్నా మేడిగడ్డ ( లక్ష్మి ) బ్యారేజ్ లోకి 10 లక్షల



26వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం రాగ, మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజ్ 85గేట్లు ఎత్తి అదే లెవల్లో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.అన్నారం సరస్వతి, బ్యారేజ్. మేడిగడ్డ బ్యారేజ్ ల బ్యాక్ వాటర్ వల్ల వందలాది ఎకరాల పత్తి, వరి పంటలు నీటమునిగి పోయి రైతులు తీవ్రంగా నష్టంపోయారు.

## టేకుర్తిలో మహిళ దారుణ హత్య..



ఇల్లందకుంట,ఆగస్టు30 (ప్రజాజ్యోతి): మహిళను దారుణ హత్య చేసిన ఘటన ఇల్లందకుంట మండలం టేకుర్తిలో చోటు చేసుకుంది.. స్థానికుల కథనం ప్రకారం టేకుర్తి గ్రామానికి చెందిన తిరుమల (29)గా స్థానికులు తెలిపారు. జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ, ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మహిళా హత్యకు గల కారణాలు దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి తల్లి గారు ఊరు సైదాపూర్ మండలం బొమ్మకల్ గా స్థానికులు తెలిపారు.

## గిద్దె ముత్తారంలో ఈసీసీఈ డే

చిట్యాల( ప్రజా జ్యోతి ) ఆగస్టు 30:మండలంలోని గిద్దె ముత్తారంలో అంగన్వాడి టీచర్ తిరుమల ఏర్పాటుచేసిన ఈ సిసి ఈ డే కార్యక్రమంలో సూపర్వైజర్ జయప్రద హాజరై మాట్లాడారు. ఈసీసీ డే అంటే అంగనవాడి కేంద్రాలలో ప్రతి నెల చివరి శనివారం జరుపుకునే రోజుగా పూర్వ ప్రాథమిక విద్య రోజు అని వివరించారు. మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలని అంగన్వాడీ కేంద్రాలకు పంపించి నర్సరీ ఎల్కేజీ యూకేజీ చదువుతోపాటు మంచి క్రమశిక్షణతో పిల్లలు ఎదగడానికి అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం సృజన మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## పట్టా పేరుతో భూములు లాక్కుంటే తరిమి కొడదాం

**అజ్మీరా పూల్ సింగ్ నాయక్**

**రాష్ట్ర అధ్యక్షులులంబాడి హక్కుల పోరాట సమితి**

మహాముత్తారం,ఆగస్టు30.ప్రజాజ్యోతి: నిమ్మగూడెం గ్రామానికి సంబంధం లేని ముక్తేదారు జగన్నాధ రావు నిజామాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి వారి బంధువుల పేర్ల పై గిరిజనులను తెలియకుండా 1956 సంవత్సరంలో 600 ఎకరాల భూమిని పట్టా చేసుకున్న పట్టాలను రద్దు చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాల ద్వారానే భూమిని సాధించుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ పిలుపునిచ్చారు.నిమ్మగూడెం గ్రామంలో ప్రజా దర్బార్ నిర్వహించి మాట్లాడారు.ఈ భూమిలో నిమ్మగూడెం గ్రామానికి చెందిన గిరిజన, హరిజన, బలహీన వర్గాలకు చెందిన రైతులు భూమిని సాగు చేసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వారి పట్టాలను రద్దుచేసి ముఖ సర్వే చేసి ఇక్కడ ప్రజలకు పట్టాలు అందించాలని కోరారు.తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక పరిస్థితులు చూసి కొంతమంది మాజీ నక్సలేట్లు రంగ ప్రవేశం చేసి తెల్ల కాగితాలపై సంతకాలు చేయించుకొని డబ్బులు పంచుతున్నారని మీ పద్ధతులను మార్చుకోకుంటే ప్రజాక్షేత్రంలో గెలుచుకుంటామని కిరణ్ పేర్కొన్నారు. కొంతమంది నిమ్మగూడెం గ్రామానికి చెందిన మధ్యవర్తులను డబ్బు ఆశ చూపి ప్రజలను మోసం చేస్తున్నారని వారు ఆలోచన చేయాలని హితువు పలికారు. ఆదివాసి హక్కుల సంఘీభావ వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అయిత బాపు మాట్లాడుతూ కొమరం భీమ్ అంబేద్కర్ వారసులమని నిమ్మగూడెం వాసులు గత భూ పోరాటంలో భూ కబ్జా చేసిన ఆంధ్ర వారిని తరిమికొట్టిన చరిత్ర ఈ గ్రామానికి ఉందని గత చరిత్రను మర్చిపోకుండా భూమినీ మన నుండి లాక్కుని ప్రయత్నం చేస్తున్న వారిని తరిమికొట్టే పరిస్థితి నెలకొందని ఆయన వివరించారు. గతంలోనే 28 మంది ఆదివాసులపై పోలీసులు కేసులు పెట్టారని నేడు కూడా నలుగురు పై కేసు పెట్టి బెదిరిస్తున్నారని కేసు పెట్టిన ఆజాంగర్ గ్రామానికి చెందిన వారు కేసును వెనక్కి తీసుకోవాలని కోరారు.ఇక్కడ ప్రజల నుండి భూమి లాక్కునే ప్రయత్నం చేస్తున్న కుట్ర దారులైన మహాముత్తారం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులను సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు.మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని 1956 లో అక్రమ పట్టాలను చేసుకున్న వారి పేర్లపై పట్టాలను రద్దు చేయించి, ముఖ సర్వే చేయించి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రామగిరి రాజు తెలంగాణ రైతు పోరాట వేదిక అధ్యక్షులు రమేష్ తో పాటు గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.